అనసూయ.. చారిటబుల్ ట్రస్ట్ కార్యవర్గం

ట్రస్ట్ సభ్యులతో మేనేజింగ్ ట్రస్టీ కాసుల మల్లికార్జున్

కాచిగూడ, డిసెంబర్ 29: కాసుల అనసూయ వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్‌కు నూతనంగా 14 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా కాసుల మల్లికార్జున్, ట్రస్టీలుగా కాసుల విజయభారతి, కాసుల వినోద్, కాసుల రమణ, కాసుల చందు, కాసుల సతీశ్‌కుమార్, నర్రా దేవేందర్, నర్రా సాయికిరణ్, నర్రా సాయికిశోర్, కాసుల శ్వేత, కాసుల స్రవంతి, కాసుల స్వాతి, కాసుల లక్ష్మీప్రియ, కాసులు వందన ఆదివారం మేనేజింగ్ ట్రస్టీ కాసుల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ మున్నూరుకాపు సంఘంలో ఎన్నుకున్నారు. అనంతరం 14 మంది ట్రస్టీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి సహాయ, సహకారాలు అందించేందుకు ఈ ట్రస్టీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

విరాట్ భక్తి సత్సంగ్

హర్యానా గవర్నర్ దత్తాత్రేయను సత్కరిస్తున్న నిర్వాహకులు

తెలుగుయూనివర్సిటీ, డిసెంబర్ 29 : నాంపల్లిలోని తెలుగు లలిత కళాతోరణంలో శ్రీ సదాంశుజీ మహారాజ్ అధ్వర్యంలో విరాట్ భక్తి సత్సంగ్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయను నిర్వాహకులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజా సింగ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రేంసింగ్ రాథోడ్, కైలాశ్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా

అంబర్‌పేటలో కార్పొరేటర్లు పద్మారెడ్డి, విజయ్‌కుమార్‌గౌడ్‌లతో కలిసి శ్రీ విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

- శ్రీవిశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ గోల్నాక, డిసెంబర్ 29 : అంబర్‌పేట నియోజకవర్గంలో ఉన్న ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నల్లకుంట డివిజన్ పద్మకాలనీలో ఆర్యవైశ్య సంఘం(నల్లకుంట) వారు రూపొందించిన నూతన సంవత్సర(2025)క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబర్‌పేట నియోజకవర్గంలో ఉన్న ఆర్యవైశ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. వారికి తనవంతు సహకారం అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నల్లకుంట అధ్యక్షుడు శ్రీనివాసగుప్తా, ప్రధాన కార్యదర్శి గజవాడ అంజన్‌గుప్తా, కోశాధికారి ఉప్పల శివకుమార్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ఆదివారం అంబర్ పేట ఎస్ఆర్‌జీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అంబర్‌పేట డివిజన్ శ్రీవిశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి కార్పొరేటర్లు విజయ్ కుమార్‌గౌడ్, బి.పద్మ తదితరులతో కలసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై.. 2025 శ్రీ విశ్వకర్మ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

అయ్యప్పదీక్ష పవిత్రమైనది ..

అంబర్‌పేట : అయ్యప్పదీక్ష పవిత్రమైందని అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేశ్ అన్నారు. న్యూనల్లకుంట అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో న్యూనల్లకుంట హౌసింగ్ సొసైటీ కమ్యూనిటీహాల్‌లో అయ్యప్పస్వామి వార్షిక మండలపూజ, సహస్ర కలశాభిషేక మహోత్సవం, అయ్యప్పస్వామి మహా పడిపూజను తూములూరి శంకర రాం గురుస్వామి నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు వేద ఆశీర్వచనం, మధ్యాహ్నం తీర్థ, అన్నప్రసాద వితరణ జరిగింది. అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, డివిజన్ కార్పొరేటర్ వై.అమృత, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావుతో పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు.

రతన్‌టాటా ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానం

రతన్‌టాటా ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానం చేసి సత్కరించిన వక్తలు

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 29: రతన్ టాటా స్వయం కృషితో ఎదిగి పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలవడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎందరికో మార్గదర్శకంగా నిలిచారని వక్తలు అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆబిడ్స్ తిలక్‌రోడ్డు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్‌టాటా 86వ జయంతి సందర్భంగా పలువురు బిజినెస్ మేనేజ్‌మెంట్ రంగంలో సేవలందిస్తున్న పలువురు ప్రొఫెసర్లకు రతన్ టాటా ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానం చేసి సత్కరించారు. కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రతన్‌టాటా జీవిత చరిత్రపై నగరంలోని పలు ఎంబీఏ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్‌లను అందజేశారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుశోత్తం, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొని రతన్‌టాటా జీవిత విశేషాలను వివరించి స్ఫూర్తి నింపారు. ప్రముఖ ఇంద్రజాలికుడు డాక్టర్ ఎల్.ఎన్. రాజు నిర్వహించిన మ్యాజిక్ షో అలరించింది. కౌన్సిల్ కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ, ప్రోగ్రాం ఛీఫ్ కోఆర్టినేటర్ డాక్టర్ రవితేజ, మేఘన, మీనాక్షి, హేమంత్ పాల్గొన్నారు.

వివాహ పరిచయ వేదికకు స్పందన

వివాహ పరిచయ వేదికలో పాల్గొన్న చైర్మన్ తోట రఘునాథ్‌రావు తదితరులు

కాచిగూడ, డిసెంబర్ 29 : రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన ఆదివారం కాచిగూడలోని మున్నూరుకాపు భవన్, మ్యాడం అంజయ్య హాల్‌లో జరిగిన మున్నూరుకాపు వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి స్పందన లభించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు వెయ్యి మందికి పైగా మున్నూరుకాపు వధూవరుల కుటుంబ సభ్యులు ఈ పరిచయ వేదికలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మున్నూరుకాపు విద్యార్థి వసతిగృహం ట్రస్టుబోర్డు చైర్మన్ తోట రఘునాథ్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని పరిచయ వేదికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్టు బోర్డు సభ్యులు పి.విష్ణువర్ధన్, మహాసభకు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గంప చంద్రమోహన్, దామేర జ్ఞానేశ్వర్‌రావు, మణికొండ వెంకటేశ్వర్‌రావు, లింగిశెట్టి హనుమంతరావు, గోపాల రాధాకృష్ణ, కొమ్ము శ్రీనివాస్, కొంతం సురేశ్‌బాబు, మణికొండ రమేశ్‌కుమార్, కొండూరు వినోద్‌కుమార్, ఆత్మకూరి ప్రీతి, పొన్న సునీత, కల్పన, అనిత తదితరులు పాల్గొన్నారు.

వంజరి కులస్తుల సంక్షేమానికి కృషి

గోల్నాక : సామాజికంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్న వంజరి కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం అంబర్‌పేట డివిజన్ న్యూపటేల్‌నగర్ కమ్యూనిటీ హాల్లో అంబర్‌పేట వంజరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర ప్రతినిధి కరిపె జగన్ మోహన్‌రావు, అంబర్ పేట వంజరి సంఘం అధ్యక్షుడు లవంగు ఆంజనేయులుతో కలసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై...ఆ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు డొరె గంగరాజు, వారె బాలకృష్ణ, వంజరి నాగరాజు, భూమన్న, కరిపె చంద్రశేఖర్, విఠల్, రాజశేఖర్, ఎదుగని అశోక్, ఎంకే రాజు, లవంగు నాగరాజు, శంకర్, కాళిదాస్, సాటికె రాజు, పోత్నక్ ప్రకాశ్, పి.శ్రీనివాస్, లక్ష్మణ్, నరేశ్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు తదితరులు

కాచిగూడ,డిసెంబర్ 29 : నూతన సంవత్సవేడుకల ముసుగులో యువతి, యువకులను టార్గెట్ చేస్తూ డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్ లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇరత రాష్ట్రాల నుంచి రాత్రి సమయంలో దొంగచాటుగా ఆక్రమంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని, వారిపై ప్రభుత్వం గట్టి నిఘా చేట్టాలని పేర్కొన్నారు. సునీల్‌కుమార్, ప్రియాచారి, సంజయ్‌కుమార్, కె. రాఘవ, శ్రీనివాస్‌గుప్త, అభినయ్ తివారి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాజా బహదుర్ వెంకట్ రామ్ రెడ్డి హాస్టల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అబిడ్స్, డిసెంబర్ 29 : రాజా బహదుర్ వెంకట్‌రామ్ రెడ్డి హాస్టల్ 106 సంవత్సరాల చరిత్ర కలిగిన విద్యా సంస్థ. ఈ సంస్థ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అబిడ్స్‌లోని రెడ్డి కళాశాలలో నిర్వహించారు. దాదాపు 1200 మది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులలో తెలంగాణ ఆర్ అండ్ బీ శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఒకరు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో తోటి విద్యార్థిగా, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజా బహదుర్ వెంకట్‌రామ్ రెడ్డి గొప్ప సంస్కర్త అని, అసమాన ప్రతిభ కలిగిన పోలీస్ అధికారి అని, కుల మతాలకు అతీతంగా ఎన్నో విద్యాలయాలకు సహాయ సహకారాలు అందించిన విద్యా దాత అని అన్నారు. ఆయన తన పరిపాలన విధానంలో ఎలాంటి సంకుచిత భావాలు లేకుండా సమస్త ప్రజల్ని తన స్వంత కుటుంబంలా భావించిన మహా మనిషి అని కొనియాడారు. ఆనాటి రోజుల్లో పల్లెల నుంచి నగరానికి రావడమే గగనమైన రోజుల్లో నగరంలోని ప్రధాన ప్రాంతాలైనటువంటి అబిడ్స్, నారాయణగుడా ప్రాంతాలలో యువతీ, యువకుల విద్యాభ్యాసం కోసం కృషి చేశారని అన్నారు. మంత్రులు, ముఖ్య మంత్రులకే కాక ఒకప్పటి ప్రధాన మంత్రికి కూడా జీవితపాఠాలు నేర్చుకోవడాని అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి రాజా బహదుర్ వెంకట్ రామ్‌రెడ్డి అని అన్నారు. వివిధ రకాలైన విద్యా కోర్సుల వారు ఒకే దగ్గర ఉండడం ద్వారా కాస్మోపాలిటిన్ కల్చర్ అలవాటవడం గొప్ప వరమన్నారు. దీంతో అలవడిన నాయకత్వ లక్షణాలతో దేశ, విదేశాలలో ఉన్నత పదవులలో రాణించడం జరుగుతుందని మంత్రి వెంకట్ రెడ్డి వివరించారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న వారిలో జి. చిన్నా రెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, డాక్టర్ భూపతిరెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పటేల్ రమేశ్ రెడ్డి, సుధీర్ రెడ్డి, జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి పూర్వ విద్యార్థులు కావడం విశేషం.

హైదరాబాద్‌లోని సీజీఓ టవర్స్‌లో శ్రీ సురభి అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ నిర్వహించిన పదవ అంతర్జాతీయ నృత్య, సంగీత ఉత్సవం 2024లో పాల్గొన్న యువ కూచిపూడి కళాకారులు

చురుకుగా చౌరస్తాల సుందరీకరణ పనులు

మెహిదీపట్నం డిసెంబర్ 29: ప్రజలకు రోడ్లపై ఫుట్‌పాత్‌లు, చౌరస్తాల సుందరీకరణ పనులను జీహెచ్ఎంసీ సర్కిల్-13 ఇంజినీరింగ్ అధికారులు చేపట్టారు. టోలిచౌకి , నానల్‌నగర్ డివిజన్‌లలో ఉన్న గోల్కొండ సెవన్ టూంబ్స్ చౌరస్తాలో, టోలిచౌకి నుంచి హకీంపేట్ రోడ్డులో ఉన్న చౌరస్తాలో ఐలాండ్‌ల సుందరీకరణకు పనులను చురుకుగా చేస్తున్నారు. ఇప్పటికే హకీంపేట్ చౌరస్తా సుందరీకరణ పనులు పూర్తి కాగా టోలిచౌకి ఫ్లై ఓవర్ కింద ట్రైన్ ఇంజిన్ బొమ్మను ఏర్పాటు చేశారు. అదే విధంగా గోల్కొండ సెవన్ టూంబ్స్ చౌరస్తాలో పెన్ బొమ్మను ఏర్పాటు చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

గోల్కొండ సెవన్ టూంబ్స్ చౌరస్తాలో నిర్మిస్తున్న ఐలాండ్

కురుమ విద్యార్థులకు ఆర్థిక సాయం..

కురుమ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం

అబిడ్స్, డిసెంబర్ 29 : కురుమలు విద్యారంగంలో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం అన్నారు. ముస్లింజంగ్ వంతెన వద్దగల రాష్ట్ర కురుమ సం ఘం కార్యాలయంలో కురుమ మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులను, సర్టిఫికెట్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోకాపేట్‌లోని కురుమల ఆత్మగౌరవ భవనం లో ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కురుమలు విద్యారంగంలో అభివృద్ధి చెందేందుకు అన్ని రకాలుగా చర్యలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పిల్లలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని వివరించారు. కురుమ సంఘం రాష్ట్ర నాయకులు బండారు నారాయణ, దేవర రాజేశ్వర్, కొలుపుల నరసింహ, కట్ట మల్లేశం, కురుమ యువత రాష్ట్ర అధ్యక్షుడు తూముకుంట అరుణ్‌కుమార్, కెండ్యాల శ్రీనివాస్, రెక్కల కొండల్ రాజు, నర్స వినోద్, తమగొండ బాలమణి, రెక్కల మురళీధర్, చిగుమల్ల రాఘవేందర్, నర్స విశాల్, దేవర కృపాకర్, మావూ రి రాజేందర్, సి. కిశోర్, చిందం విక్రమ్, మందుల నవీన్, ఎ. సాయికాంత్, కాలె అమర్‌నాథ్ పాల్గొన్నారు.

కురుమలను ఆదుకునేందుకు కురుమ కులస్తులు ముందుకు రావాలని ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం అన్నారు. సికింద్రాబాద్ గాస్‌మండిలో నివాసముంటున్న కొమ్ము మీనా, వారి పిల్లలు కొమ్ము లక్ష్మి సాహిత్య, కొమ్ము శ్రీనిత్య విద్యా అవసరాల కోసం నగదు సహాయాన్ని అందించారు. అదే విధంగా ఐరని కీరప్ప కూతురు ఐరాని సింధుకు వరంగల్ ప్రతిమ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు రాగా ఆర్థిక ఇబ్బంది ఉండడంతో ఆమెకు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు బండారు నారాయణ, కొలుపుల నరసింహ, కట్ట మల్లేషం, మిర్యా ల అశోక్‌కుమార్, కెండ్యాల శ్రీనివాసులు, రెక్కల కొండల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఉపాధ్యాయరత్న అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

క్కడపల్లి, డిసెంబర్ 29: సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయ రత్న, స్వామి వివేకానంద నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ మాస్టర్ తెలిపారు. భారత మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని సావిత్రిబాయి పూలే అని అన్నారు. జనవరి 3న ఆమె జయంతితోపాటు మహోతన్నతమైన ఆధ్యాత్మిక తత్వవేత్త స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఉపాధ్యాయులు, కళాకారులు, కవులు, రచయితలు, క్రీడాకారులకు సమాజ సేవకులకు ఇతర రంగాల ప్రముఖులకు సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయ రత్న, స్వామి వివేకానంద నేషనల్ ఎక్సలెన్స్ అవార్డులను జనవరి 12న ప్రదానోత్సవం చేయనున్నట్లు తెలిపారు. జనవరి 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 96523 47207లో సంప్రదించాలని సూచించారు.

హిందూ శ్మశానవాటిక కోశాధికారిగా సాయిగిరిధర్

కాచిగూడ, డిసెంబర్ 29: అంబర్‌పేట హిందూ శ్మశానవాటిక ట్రస్ట్‌బోర్డు కోశాధికారిగా నింభోలిఅడ్డా ప్రాంతానికి చెందిన సాయిగిరిధర్ ఎన్నికైనారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో శ్మశాన వాటికను మరింతగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ పదవి ఇచ్చిన శ్మశానవాటిక అధ్యక్షుడు, ట్రస్ట్‌బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్‌హిల్స్ జంగం బస్తీలో బస్తీబాట

నాంపల్లి నియోజకవర్గంలోని రెడ్‌హిల్స్‌లోని జంగం బస్తీలో ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బస్తీ బాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్‌పీ సొసైటీ జాతీయ అధ్యక్షుడు సిరుగుమల్ల రాజువస్తాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇటీవల సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాలల సభను విజయవంతం చేసిన ప్రజలకు రాజు వస్తాద్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్‌కుమార్, యశ్వంత్ రావు, ఎ.సుధీర్ కుమార్, క్రాంతికిరణ్, గట్టయ్య, భగవాన్ దాస్, వినోద్ కుమార్, శశి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, డిసెంబర్ 29

ఎంఐఎం ఆధ్వర్యంలో నిరసన సభ

బహిరంగ సభలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం, డిసెంబర్ 29 : నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ డివిజన్ చింతల్‌బస్తీలో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్వాన్, నాంపల్లి, చార్మినార్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మీర్ జుల్ఫికర్ అలీ, ఎమ్మెల్సీ అఫండి, దళిత నాయకులు సిరుగుమల్ల రాజువస్తాద్, అనిల్, ఎంఐఎం నాయకులు ఆరిఫ్ రిజ్వాన్, జాఫర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో హోంగార్డుపై దాడి

కాచిగూడ,డిసెంబర్ 29: రైల్వేస్టేషన్‌లో హోంగార్డుపై గుర్తు తెలియని వ్యక్తి దాడిచేసిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ యల్లప్ప తెలిపిన వివరాల కర్నూల్ ప్రాంతానికి చెందిన నర్సన్న కుమారుడు జెంభన్న(36)కాచిగూడ ఆర్‌పీఎఫ్ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డు. యాకుత్‌పుర రైల్వేస్టేషన్‌లో శనివారం అర్ధరాత్రి ఎంపని అని హోంగార్డు అడుగగా గుర్తుతెలియని వ్యక్తి హోంగార్డు తలపై రాయితో కొట్టి పారిపోయాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపారు.

పీడిత ప్రజల గొంతుక సీపీఐ

- శతాబ్ది ఉత్సవాల్లో సీపీఐ సీనియర్ నాయకురాలు ప్రేం పావని

సీతాఫల్‌మండి చౌరస్తాలో సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

సికింద్రాబాద్, డిసెంబర్ 29: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) శతాబ్ది ఉత్సవాలను సికింద్రాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం ముందు జరిగిన కార్యక్రమానికి ఆపార్టీ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకురాలు ప్రేం పావని శతాబ్ది ఉత్సవాల జండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోరాటాలే ఊపిరిగా ఈ దేశంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచిందని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పోరాటాలను కొనసాగిస్తున్న పార్టీ కేవలం సీపీఐ మాత్రమేనని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన ఉద్యమం మొదలుకొని, తెలంగాణ సాయుధ పోరాటం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని వేలాది కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర సీపీఐదని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పీడిత తాడిత ప్రజల వైపు నిలబడుతున్న పార్టీ కేవలం సీపీఐ మాత్రమేనని కొనియాడారు. పోరాట త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ప్రజా సంక్షేమ కోసం జరిగే పోరాటంలో కార్యకర్తలంతా భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు గణేశ్, సాయి ఆట పాటలతో శ్రేణులను ఉత్తేజ పరిచారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి, సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, జోగు రాములు, శ్రీహరి, యాదగిరి, రాజు, పద్మ, నాగమణి, రూప, వెంకటేశ్, మహేశ్, జెల్ల కొండలు, యాకయ్య, యాకోబు, హుస్సేన్, పంగ శీను తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళాలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. - కొండాపూర్